# మాట్లాడవలిసింది, ‘శ్రామికవర్గ అస్తిత్వం’ గురించే!

## [14 వ్యాసాల సంపుటం]

* మాట్లాడవలిసింది, ‘శ్రామిక వర్గ అస్తిత్వం’ గురించే!
* ‘సంస్కరణా, విప్లవమా?’
* ‘డబ్బు’అంటే ‘శ్రమే’! ‘శ్రమ’ అంటే, ‘డబ్బు’ కాదు!
* జన్మ దినం, వయసు లెక్కే!
* 12 గంటల పనిదినం, అకాల మరణమే!
* చెప్పవలిసింది, పాలకుడికి కాదు, ప్రజలకి !
* ‘కుల గణన’ కాదు, ‘వర్గ గణన’ కావాలి!
* తెలుగు పత్రికల్లో ‘భాష’ఇది !
* ‘దురదృష్టం’ అని తేల్చడానికా చర్చలు!
* ‘దేశ రక్షణ’ పేరుతో ‘మృత్యు’ వ్యాపారం! .

## రంగనాయకమ్మ

మాట్లాడవలిసింది,
'శ్రామిక వర్గ అస్తిత్వం'
గురించే !

పేజీలు: 104
[ డెమీ సైజులో]
ధర: 40 రూ. లు

మొదటి ముద్రణ:
2021 డిసెంబరు

కంపోజింగు:
జె.యు.బి.వి. ప్రసాద్

పేజీ సెట్టింగు:
బి.ఆర్.బాపూజీ

ముద్రణ:
చరిత ఇంప్రెషన్స్
1-19-1126/బి
అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా
హైదరాబాదు-500020

ప్రతులకు:
అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు
విజయవాడ - 520 002
(ఫోన్: 9440630378)

రంగనాయకమ్మ అడ్రసు:
76 లేక్-సైడ్ కాలనీ
అమర్ సొసైటీ
దుర్గం చెరువు దగ్గిర
జుబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# విషయ సూచిక

ముందు మాట......4

**1.** కావలిసింది 'శ్రామిక వర్గ అస్తిత్వం'! ......................6

**2.** 'సంస్కరణా, విప్లవమా?' ...............................12

**3.** 'డబ్బు' అంటే 'శ్రమే'!
'శ్రమ అంటే, డబ్బు కాదు!.................................18

**4.** జన్మ దినం, వయసు లెక్కే! .................33

**5.** పన్నెండు గంటల పని దినం
అకాల మరణమే! ...................34

**6.** కమ్యూనిజం సాధ్యమేనా? ......................37

**7.** కమ్యూనిస్టు సమాజంలో,
డబ్బు రద్దు... ....................41

**8.** చెప్పవలిసింది, పాలకుడికి కాదు,
ప్రజలకి ! ............57

**9.** కమ్యూనిస్టులు, బూర్జువా
పార్లమెంట్లలో పాల్గొనవచ్చునా? ...........63

**10.** డబ్బు పుటకా, డబ్బు రద్దూ! .................69

**11.** 'కుల గణన' కాదు,
'వర్గ గణన' కావాలి! ...........................75

**12.** తెలుగు పత్రికల్లో భాష ఇది ! ...................79

**13.** 'దురదృష్టం' అని తేల్చడానికా చర్చలు! .....85

**14.** 'దేశ రక్షణ' పేరుతో మృత్యు వ్యాపారం! ....91

*

# 1. మాట్లాడవలిసింది, 'శ్రామిక వర్గ అస్తిత్వం' గురించే !

"తెలంగాణా అస్తిత్వం ఏమైంది?" అనే పేరుతో, హరగోపాల్ గారు రాసింది (ఆంధ్ర జ్యోతి, డిసెంబరు 22) చదివాక, దాని మీద తప్పనిసరిగా రాయాలనిపించింది నాకు. ప్రత్యేక తెలంగాణా అనే డిమాండుని సమర్ధిస్తూనూ, వేరే రాష్ట్రం ఏర్పడినా, దాని పరిమితులు దానికి వుంటాయి-అని చర్చిస్తూనూ, నేను గతంలో 'ఆంధ్ర జ్యోతి' లోనూ, ఇతర పత్రికల్లోనూ, (2009 లోనూ, 2011 లోనూ), నాలుగు వ్యాసాలు రాశాను. ప్రత్యేక తెలంగాణా వచ్చినా, గొప్ప మార్పులేవీ రావని కూడా రాశాను.

గతంలో, రెండు ప్రాంతాల "పెద్ద మనుషులు" (ఆ పెత్తందారులే!) చేసుకున్న ఒప్పందాన్ని, ఒక ప్రాంత "పెద్దలు" పదే పదే ఉల్లంఘించారు కాబట్టి, విడిపోయే హక్కు తెలంగాణా వారికి వుంటుందనీ, అందుకే ఆ డిమాండుని సమర్ధించాలనీ, రాశాను.

'ప్రత్యేక రాష్ట్రం' రాకముందు, అప్పటి ఉద్యమ నాయకుడూ, ఇప్పటి ముఖ్యమంత్రీ, ఫ్యూడల్ ప్రభువు నిజాంని ప్రశంసించినప్పుడు, ఆ ప్రశంసని వ్యతిరేకిస్తూ, "దొరా, నా తోటి గాదు" అని, వీరాలాపాలు చేసి, అది వచ్చాక, ఆ పాలక పార్టీ నాయకుడికే విధేయులుగా మారి పోయి, పెద్ద పెద్ద పదవుల్ని అలంకరించిన మేధావుల రచనలు

కూడా చదివాను. ఆ విధంగా, తెలంగాణా గురించి పాతా, కొత్తా చరిత్రలు కొంత తెలుసు.

హర గోపాల్ గారు మాత్రం, మొదటి నించీ, పాలక పార్టీ పట్ల విమర్శగానే వున్నట్టు, ఆయన గత వ్యాసాలు చెబుతాయి. ఆయన రాసిన ఈ నాటి 'తెలంగాణా అస్తిత్వం' వ్యాసంలో మాత్రం, ఆ పార్టీకి హితబోధ చేయడం కనిపిస్తోంది: 'ఇంకా మూడేళ్ళ సమయం వుంది; ఇప్పటికైనా మారడానికి ప్రయత్నించండ' న్నట్టు, ఈ వ్యాసం సలహా ఇచ్చింది.

నేటి వ్యాసం లో, హరగోపాల్ గారు వ్యక్తం చేసిన అనేక అభిప్రాయాలు అవాస్తవికంగానూ, పరస్పర వైరుధ్యాలతోనూ వున్నాయి. అదెలాగో, కొన్ని విషయాలు ఇక్కడ చర్చిస్తాను.

**1.** 'నీళ్ళూ-నియామకాలూ-నిధులూ' అనే ప్రధాన మైన, ప్రత్యేకమైన, పరిమితమైన నినాదాలతో సాగిన ఉద్యమాన్ని, 'అస్తిత్వం' కోసం "మరెక్కడా జరగని", "పెద్ద ఉద్యమం" అంటూ వర్ణించి, ఆ అస్తిత్వ స్పృహ ఈ నాడు ఏమైందని ప్రశ్నిస్తున్నారు.

ఈ మొట్టమొదటి 'తెలంగాణా అస్తిత్వం' అనే విషయం లో, తెలంగాణా ప్రాంతం అంతా, ఒకే రాతితో చెక్కిన ఒకే శిల్పం-అనే భావం వుంది. కానీ, తెలంగాణా మాత్రం, శతృ వర్గాలు లేని, ఇతర ప్రాంతాలలో వున్న నిజ లక్షణాల లాగే, రక రకాల అసమానతలూ, దోపిడీ పీడనలూ లేని రాష్ట్రమా? . తెలంగాణా రాష్ట్రం జనాభాలో మెజారిటీ గా వున్న శ్రామిక ప్రజలు, ఇతర రాష్ట్రాలలో లాగే, పొలాల్లో, ఫ్యాక్టరీల్లో,

# 2. సంస్కరణా, విప్లవమా ?

**ఈ వ్యాసానికి** శీర్షిక గా వున్న పేరు నేను పెట్టింది కాదు. రోజా లగ్జెంబర్గ్ అనే జర్మనీ దేశపు కమ్యూనిస్టు యువతి, అదే పార్టీలో పెద్ద నాయకుడిగా చలామణీ అవుతున్న ఎడ్వర్డ్ బెర్న్‌స్టీన్ రాసిన అస్తవ్యస్త సంస్కరణల రాతల్ని విమర్శిస్తూ తన పుస్తకానికి పెట్టిన పేరు అది.

ఈ 'రోజా' కి, వాళ్ళ మాతృ భాష అయిన పోలిష్ భాషలో పేరు, 'రోసా'. రోసా అంటే పోలిష్ భాషలో అర్థం 'మంచు బిందువు' అట. రోసాని, అదే పేరుతో, ఆమె పుస్తకం లో వున్నట్టే రాస్తున్నాను. [ఈ పుస్తకం, **పీకాక్ గాంధీ** గారి వల్ల తెలుగు అనువాదంగా రావడం చాలా మంచిదైంది.]

సంస్కరణ అనేది, తప్పుడు పరిస్తితుల్ని మూలం నించీ మార్చడం కాక, వాటిని అలాగే వుంచి, చిన్న చిన్న మార్పులూ, పై పై మెరుగులూ దిద్దడం. 'విప్లవం' అనేది అయితే, ఎటువంటి శతృ వైరుధ్యాలూ లేని విధంగా పరిస్తితిని సమూలంగా మార్చడం. బెర్న్‌స్టీన్, పెట్టుబడిదారీ విధానాన్ని విప్లవం ద్వారా కాక సంస్కరణల ద్వారా సోషలిజం లోకి మార్చాలని ఒక సిద్ధాంతాన్ని తయారు చేశాడు. దానికే తర్వాత కాలంలో 'రివిజనిజం' అనే పేరువచ్చింది. ['రివైజ్' చెయ్యడం అంటే, సవరించడం; సమూలంగా మార్చడం కాదు.]

జర్మనీలో, 'సోషల్ డెమోక్రసీ' పేరుతోనే కమ్యూనిస్టు పార్టీ వుండేది. ఆ పార్టీలో ముఖ్యుడిగా వుండిన బెర్న్‌స్టీన్, మార్క్స

సిద్ధాంతానికి వ్యతిరేకి! ఎంత వ్యతిరేకి అంటే, మార్క్సు కనిపెట్టిన 'అదనపు విలువ' అనే విషయం సరైనది కాదనీ, అంటే 'శ్రమ దోపిడీ' అనేది కేవలం మార్క్స్ "ఊహ" మాత్రమే అనీ, బెర్న్‌స్టీన్ వాదం.

బెర్న్‌స్టీన్ కూడా, సోషలిజం రావాలనే అంటాడు. కానీ, దాని కోసం మార్క్సు చెప్పింది వినక్కర్లేదనీ, అలా నడవక్కర్లేదనీ, సోషలిజాన్ని పెట్టుబడిదారీ విధానమే తెచ్చేస్తుందనీ అంటాడు. ఈ రకంగా, సోషలిజం మీద బెర్న్‌స్టీన్ రాతలన్నీ వంకర టింకర్లే, టింకర వంకర్లే.

రోసాకి, బెర్న్‌స్టీన్ మీదా, ఆ రకం వాళ్ళమీదా ఎంత ఆగ్రహమో! బెర్న్‌స్టీన్ మీద రాసిన 10 వ్యాసాల పుస్తకానికి పెట్టిన పేరే, ఈ **'సంస్కరణా, విప్లవమా?'** పేరు. అంటే, దోపిడీ విధానం నించి శ్రామిక వర్గం బైట పడడం, బెర్న్‌స్టీన్ చెప్పే సంస్కరణల ద్వారా సాధ్యమా, అతనికి నచ్చని విప్లవం ద్వారా సాధ్యమా?' - అనే అర్థంతో, రోసా పెట్టిన పేరు అది.

బెర్న్‌స్టీన్ మీద రోసా రాజకీయమైన ఆగ్రహాన్ని తీవ్రంగా చూపిస్తూ, అద్భుతమైన విమర్శలు చేసింది. రోసా, మార్క్సిజం గురించి తగినంత అవగాహనతో వుంది. పార్టీ పేరు ఎలా వున్నా, ఆ పార్టీలో సభ్యులందరూ ఒకే అవగాహనతో వుండరనీ, అవకాశవాదుల బృందాలు వుంటాయనీ, చాలా ఉదాహరణలతో చెప్పింది.

ఒకే పార్టీలో వున్న రోసా, రోసాయే; బెర్న్‌స్టీన్ బెర్న్‌స్టీనే! ఇతను సోషలిజాన్ని కూడా ఒక బూర్జువా సిద్ధాంతం గానే అర్థం చేసుకున్నాడు. సోషలిజాన్ని, శ్రామిక వర్గ సిద్ధాంతం

# 6. కమ్యూనిజం సాధ్యమేనా?

**ఎందుకు కాదు,** అదే అవసరం అయితే? 'సాధ్యమేనా' అనే ప్రశ్నకి జవాబుని చారిత్రక జ్ఞానం మాత్రమే ఇవ్వగలదు.

'బానిస సమాజం'లో వుండిన బానిసలు గానీ, బానిసల యజమానులు గానీ, 'భవిష్యత్తులో బానిసత్వం పోతుంది' అని నమ్మగలిగే వారేనా? బానిసలు కొంత కాలానికి కార్మికులుగా మారతారనీ, 'డబ్బు జీతాలు' ఇస్తేనే పని చేస్తారనీ, తమ డిమాండ్ల కోసం పని ఆపేసి సమ్మెలు చేస్తారనీ, ఇదంతా ఆ నాటి బానిసల కాలంలో ఎవరైనా నమ్మగలిగే వారేనా?

అలాగే, ఒకప్పుడు కిరీటాలు ధరించి సింహాసనాల మీద అధిష్టించిన చక్రవర్తులూ, వారి కోసం యుద్ధాల్లో ప్రాణాలు అర్పించే సైనికులూ, కొంత కాలానికి రాజ్యాధికారపు వారసత్వపు హక్కే పోతుందనీ, కాలక్రమం లో, ఆ పాలకులు, సింహాసనాలు దిగి 'ఓట్ల' కోసం ప్రజల ముందు నిలబడతారనీ, ఆ నాడు ఎవరైనా నమ్మగలిగే వారేనా? ఈ నాటి ఓట్ల పద్ధతి, ఆ నాడు నమ్మశక్యం కానిదే కదా?

అలాగే, ఈ నాడు మనకు కూడా భవిష్యత్ మార్పులు నమ్మశక్యం కానివి గానూ, 'ఊహాలోకం' గానూ, కనపడుతున్నాయి. కానీ ' శ్రమ దోపిడీ' అనేదీ, 'అదనపు విలువ' అనేదీ, ఊహలు కావు. అవన్నీ ఊహాతీతాలుగా సాగే వాస్తవాలే! కాబట్టి, శ్రామిక వర్గం కాల క్రమం లో, కళ్ళు తెరవడం కూడా ఊహ కాదు! 'శ్రమ దోపిడీ'యే నిజమైతే,

దానిని శ్రామిక వర్గం గ్రహించడమూ, దాని పై, ఆ వర్గ పోరాటమూ కూడా చరిత్ర క్రమాలే అవుతాయి!

శ్రామిక వర్గ పోరాటం ఇంత కాలమూ, సరిగానూ, తగినంతగానూ, ఎందుకు సాగలేదు?- అనేది, తప్పని సరి ప్రశ్న. శ్రామిక వర్గానికి, ఏది సత్యమో, ఏది అసత్యమో తెలియక పోవడం వల్ల మాత్రమే. సమానత్వ సంబంధాల సమాజాన్ని ఏర్పర్చవలిసింది, శ్రామిక వర్గమే. ఆ ప్రయత్నాలు, ఆ వర్గ రాజకీయ కార్యాచరణ ద్వారానే జరుగుతాయి. దాని కోసం శ్రామిక వర్గానికి, ఒక రాజకీయ పార్టీ అత్యవసరం. అదే కమ్యూనిస్టు పార్టీ. అది ఎలా వుండాలో, దాని లక్ష్యాలూ, దాని ప్రయత్నాలూ ఎలా వుండాలో సూచిస్తూ, మార్క్సు, ఎంగెల్సులు వేరు వేరు సందర్భాలలో చెప్పిన అనేక విషయాల్లో కొన్నిటిని ఈ పుస్తకం లో చూస్తాం.

> **"ఆస్తి పర వర్గాల అధికారానికి వ్యతిరేకంగా జరగవలిసిన పోరాటంలో కార్మిక వర్గం, తమ పార్టీని, ఆస్తిపర వర్గాలు ఏర్పర్చుకున్న అన్ని పాత పార్టీలకూ భిన్నమైన పార్టీగా, ఏర్పడినప్పుడు మాత్రమే అది కార్మిక వర్గ పార్టీగా పని చేయగలదు." (మార్క్సు - ఎంగెల్సులు.)**

ఏ దేశంలో నైనా, కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగానీ, సమర్థకులు గానీ, ఒక విషయాన్ని జాగ్రత్తగా గమనించుకోవాలి. 'మన పార్టీ బూర్జువా పార్టీ లాగానే వుందా, దాని నించీ భిన్నంగా వుందా? పెత్తందారీ పోకడలూ; వ్యక్తి పూజలూ; నాయకత్వ స్థానాలలోనూ, ప్రత్యేక బాధ్యతలలోనూ, ఎప్పుడూ ఒకే వ్యక్తి గానీ, ఒకే బృందం

# 8. చెప్పవలిసింది పాలకుడికి కాదు, ప్రజలకే!

**కోవిడ్** మరణాల గురించి వింటోంటే, పత్రికల్లో చూస్తోంటే, 'ప్రాణం' అంటే ఏమిటో అర్ధం చేసుకోవచ్చు - అనిపిస్తోంది ఇప్పుడు. మానవుల, జంతువుల దేహాల్లో, 'ప్రాణం' అనే ఏదో అంశం ఒకటి ఉంటుందనీ, అది ఎగిరి పోయినప్పుడే ఆ దేహానికి మరణం సంభవిస్తుందనీ, అందరమూ నమ్ముతూ వుంటామనుకుంటా. కానీ, కోవిడ్ మరణాలు ఎలా జరుగుతున్నాయో, ఎందుకు జరుగుతున్నాయో చూస్తే, 'ప్రాణం' అంటే ఏమిటో, స్పష్టం గానే తెలుసు కోవచ్చనిపిస్తోంది. రోజూ పత్రికల నిండా, చీకటి లోనే కనపడే మరణాలు, 'ప్రాణం అంటే ఇదే, ఇంతే' అని మళ్ళీ మళ్ళీ వివరిస్తూ నిర్ధాంత పరుస్తున్నాయి.

ఒక రోజు, ఒక ఆస్పత్రిలో 10 పక్కల మీద వున్న కోవిడ్ రోగులు, హఠాత్తుగా ఒక్క సారిగా మరణించడం! ఆ ఒక్క రోజే కాదూ, ఆ మర్నాడు ఇంకో ఆస్పత్రిలో 24 మరణాలు ఒక్క సారిగా! ఆ మర్నాటికి మర్నాడు ఇంకో చోట 39 మరణాలు, ఒక్క సారి గానే! ప్రతి రోజూ ఈ రకం వార్తలే! సంఖ్యలు పెరిగి పోతూ!

బాగా తెలిసిన, ఒక పాఠకుడు కోవిడ్ రోగిగా 2 వారాల క్రితం ప్రభుత్వ ఆస్పత్రి పాలై, తర్వాత రెండు రోజుల్లోనే ప్రైవేటు ఆస్పత్రికి మారి, మాట పెగలని స్తితి లోనే, పక్కింటి వారికి ఫోనులో మూగలతో, తన ఎకరం స్తలాన్ని అమ్ముతానని

వాగ్దానాలు చేసి, 3 లక్షల డబ్బుని ప్రైవేటు ఆస్పత్రికి కట్టి, ఆ తంటాలన్నీ పడ్డ తర్వాత, ఆ రోగి నడవ లేని స్తితి లోనే ఇంటికి చేరాడు. ఆ మర్నాడే ఆ రోగితో నేను కొంచెం మాట్లాడాలని ఆతృతగా ప్రయత్నిస్తే, అతను నిజంగా మాట్లాడ లేని స్తితి లోనే, "బతికే వునానండీ, చచి పోలేదు" అన్నాడు, ఓపికలేని మాటలతో. నలభై యేళ్ళ మనిషే. ఆస్పత్రి నించి ఇంటికి చేరాక కూడా ఆ మనిషి రోగి గానే వుంటాడని, నేను ఊహించలేదు.

ఒక్క ప్రశ్నే అడిగాను, "మీరు యంత్రం ద్వారా ప్రాణ వాయువుని పీల్చుకునేటప్పుడు, మీ స్వంత వూపిరి ఏ మాత్రమూ వుండేది కాదా?"

ఆయన తడబడుతూ, రోగిగానే చెప్పిన మాటలు ఇవీ: "నా ఊపిరి తితులికి ఎనబయ్ శాతం కంటే దంసం జరిగిందని ఆసు పత్రోల్లు చెపారమ్మా! అప్పుడు నా సొంత వూపిరి వున్నా పిసరంతే! బైట్నించి ఆక్సిజను అందక పోతే, నా సొంత వూపిరి నన్ను కాపాడేదా?"

నాలుగు రోజుల తర్వాత ఆయన్ని మళ్ళీ కొంచెం పలకరించాలనుకుంటే, అతను నిద్ర పోతున్నాడని అతని భార్యే అంతా చెప్పింది. వాళ్ళ వూళ్ళో వున్న స్తలాన్ని అమ్మి వేసి, డబ్బు మూటని ఆస్పత్రికి కట్టి వేసి, భర్తని బ్రతికించడంలో, ఆమే చొరవ చేసినట్టు తెలిసింది. అలా జరగక పోతే, 'కొంప మునిగేది' అంది ఆవిడ.

ఆయన నిద్రనించి లేచి మాట్లాడినప్పుడు, "ఈ రోగంలో అసలు సమస్య, సొంత వూపిరి చాలకే బైటి ఊపిరి కావాలి.

ఎంత అశ్రద్ధ ఇది!

ఏ రోగి కైనా ఊపిరి ఆగిపోతే, తక్షణం గుండె ఆగిపోతుందట! మెదడులో చలనం కూడా నిలిచి పోతుందట! ఏ రకపు రోగం అయినా, ఆ రోగికి, మొదట ఊపిరి ఆగి, గుండె ఆగిపోయి, అదే 'ప్రాణం పోవడం' అనే అర్థం ఇస్తోంది.

ప్రాణం అనే దానికి నిర్వచనం లేదనుకుంటాను. "ప్రాణం వుందా, లేదా" అనే దాన్ని మాత్రమే చెపుతారు డాక్టర్లు. ఊపిరి వుందనీ, లేదనీ. ఊపిరి ఆగడమే ప్రాణం పోవడం, అదే మరణం అవుతుందని, కోవిడ్ రోగం బట్ట బయలుగా చూపిస్తోంది. వేరే వ్యాధుల వల్ల కూడా,ఊపిరి ఆగడమే ప్రాణం పోవడం. అంటే, ఊపిరే ప్రాణమా?

మానవ దేహం, ఏ యంత్రమూ కాదు. కానీ, యంత్రానికి రిపేర్లు వున్నట్టే, ఏ దేహానికైన రిపేర్లు వుంటాయి. యంత్రానికి, దాని వృద్ధాప్యంలో, ఏ రిపేరు వల్లా చలనం జరగని చిట్ట చివరి దశ రాక మానదు. మానవ దేహానికైతే, ఏ వృద్ధాప్యమూ లేకుండానే, ప్రాణం ఆగి పోయే స్తితి వుంటుంది.

కోవిడ్ మరణాల్ని అయితే, ఈ నాటి వృద్ధులైనా ఎవ్వరూ వినీ, కనీ వుండరు. ప్రతి రోజూ ఘోర వార్తల్ని చదవాల్సి వస్తోంది. ఈ రకం మరణాల దుర్వార్తలన్నీ ఆగాలంటే, సవ్యమైన వైద్య విధానం వుండాలనీ, దానికి ప్రస్తుత ప్రధాన మంత్రి పనికి రాడనీ, అతడు ఆ పదవి నించీ తప్పుకోవాలనీ- ఈ రకం వాదనలు వినిపిస్తున్నాయి, ఇప్పుడు!

ప్రస్తుత ప్రధాని సమర్థుడు కాకపోతే, అతడు తప్పుకోవాలనే నిర్ణయం, అతడి నిర్ణయంగానే వుండాలా; అతణ్ణి

తప్పించాలనే నిర్ణయం, ప్రజల నిర్ణయంగా వుండాలా? సమర్ధుడు కాని ప్రధానిని తీసివేసే పని ప్రజలే చేయాలి. పార్లమెంటు సభ్యుల్లో మెజారిటీ సభ్యులు ఆ నిర్ణయం చేయవచ్చు. కానీ, ఆ పార్టీ లో, ప్రస్తుతం అటువంటి పరిస్తితి లేదు.

ప్రజలలో ఏ వ్యక్తి అయినా, ఇలా అంటారనుకుందాం: 'ప్రధాని గారూ! మీరు తప్పుకోండయ్యా! మీ పార్టీ లోనించే మీరు నిర్ణయించే ఇంకో వ్యక్తిని ప్రధానిగా పెట్టాలి మీరే. ఈ కోవిడ్ సమస్యలో మీరు ప్రజల క్షేమం కోసం సమర్థతతో చెయ్యలేక పోతున్నారు. ఈ సంగతి మీరు తెలుసుకుని, దయచేసి మీరు తప్పుకోండి, తప్పుకోండి '-అని, ప్రధానయ్యకి విన్నపాల మీద విన్నపాలు! ఈ విన్నపాలలో, గుంభనగా, అంతర్లీనంగా కొంత వ్యంగ్యం వున్నప్పటికీ,ఆ వ్యంగ్యం వల్లనే ప్రజలకు సరైన మార్గం దొరుకుతుందా?

కోవిడ్ విషయంలో, ప్రజల క్షేమం కోసం ఎటువంటి ఏర్పాట్లు చేయాలో, కొంత మంది పెద్ద పెద్ద సైంటిస్టులు, ప్రధానికి అనేక సార్లు ఎన్నో వివరాలతో, ఫలానా ఫలానా రకంగా మందుల ఏర్పాట్లు చేయాలని, రాశారట, చెప్పారట! ప్రధాని గారు అయితే, ప్రజల కోసం దేనినీ వినరూ, చేయరూ. జనాలు, కోవిడ్ వల్ల వందలుగా, వేలుగా, లక్షలుగా మరణిస్తూ వున్న మొదటి కాలం లో, ప్రధాని, బెంగాల్ ఎన్నికల ముచ్చట్లలో మునిగి పోయి వున్నారు. ఇప్పుడు మళ్ళీ ఉత్తర ప్రదేశ్ ఎన్నికల ముచ్చట్లలో! వారి అవసరం వారిదీ! అట్టి ప్రధానికి విన్నపాలా, పదవి నించి తప్పుకోమని? ఆ

మృత్యు వ్యాపారులు అనడం కూడా వుంది.

ఈ భారీ యుద్ధ సామగ్రి, అనేక దేశాలలో గుట్టలు గుట్టలు గా పేరుకు పోతూ వుంటాయి. అమెరికా, రష్యా, చైనా, ఇంకా ఇతర దేశాలు, ఇరాన్-ఇరాక్‌ల మధ్యా, ఇజ్రాయల్‌కీ- ఇతర అరబ్ దేశాలకూ మధ్యా, సాగే విద్వేషాలకు, యుద్ధ సామాగ్రిని సప్లయ్ చేసి, అంటే అమ్మి, చాలా లాభాలు గడించాయి.

యుద్ధ సామాగ్రి కూడా సరుకులే. వాటిని తయారు చేయించేవి పెట్టుబడిదారీ కంపెనీలే. వాటిని అమ్మడం ద్వారా వచ్చే లాభాలకి మూలం ఏమిటి? వాటిని తయారు చేసిన శ్రామికుల అదనపు విలువే! ఆ శ్రామికులు రెండు రకాలు. మొదటి రకం: మేధా శ్రామికులైన సైంటిస్టులూ, ఇంజినీర్లూనూ. ఇంకో రకం: రక రకాలైన నైపుణ్యాలున్న శారీరక శ్రమలు చేసే కార్మికులు. ఈ రెండు రకాల వారి అదనపు విలువలూ అనేక భాగాలుగా ఇతర రకాల పెట్టుబడి దారులకి చేరుతుంది. ఉదాహరణకు, అమ్మి పెట్టినందుకు మధ్య దళారులకు వర్తక కమీషన్లూ ఆ సరుకుని సిఫార్సు చేసినందుకు ఉన్నత సైనికాధికారులకూ, ప్రభుత్వం లోని పెద్దలకూ, అధికార పార్టీలకూ ఇచ్చే లంచాల్లూ చివరికి ఆ యుద్ధ సామగ్రి ని తయారు చేయించిన పెట్టుబడిదారులకు అందే భారీ వడ్డీ- లాభాలూ- ఇన్ని భాగాలుగా వుంటుంది.

ఇంతకీ, అసలైన ప్రశ్న: ఈ భారీ యుద్ధ సామగ్రిని, ఏ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Matladavalisindi+Sramika+Varga+Astitvam+Gurinche**

* * *